అడ్డివ్యాపారి ఆత్మహత్య

రాజేందర్(ఫైల్)

కాశీబుగ్గ, సెప్టెంబర్ 4: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అడ్డి వ్యాపారి మంగళవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం ప్రకారం.. కాశీబుగ్గ సొసైటీకాలనీకి చెందిన ఎక్క రాజేందర్(50) మార్కెట్‌లో లక్ష్మీ ట్రేడర్స్ ద్వారా అడ్డి వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య కల్పన, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, పిల్లలు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. భార్య పుట్టింటికి వెళ్లగా, మనస్తాపంతో రాజేందర్ ఆత్మహత్య చేసుకున్నట్లు ఇంతేజార్‌గంజ్ పోలీసులు తెలిపారు.

నర్సంపేట సీడీపీవో రాధిక మృతి

రాధిక(ఫైల్)

నర్సంపేట, సెప్టెంబర్ 4: నర్సంపేట ఐసీడీఎస్‌లో సీడీపీవోగా పని చేస్తున్న రాధిక(56) అనారోగ్యంతో మృతి చెందారు. హనుమకొండలో నివాసముంటున్న ఆమె అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు. సీడీపీవో మృతిపై అంగన్‌వాడీ సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు సంతాపం ప్రకటించారు.

మినీ జాబ్‌మేళా వాయిదా

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 4: వరంగల్ ములుగురోడ్డులోని ఐటీఐ ఆవరణలో ఈ నెల 6న నిర్వహించనున్న మినీ జాబ్‌మేళా వాయిదా వేసినట్లు వరంగల్ ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఉమారాణి తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

శివనగర్‌లో చోరీ

ఖిలావరంగల్, సెప్టెంబర్ 4: శివనగర్‌కు చెందిన బొల్లింకల విజయ బుధవారం ఇంటికి తాళం వేసి కూలి పనికి వెళ్లింది. దొంగలు తాళం పగులగొట్టి బీరువాలోని రూ. 10 వేల నగదును అపహరించినట్లు సీఐ మల్లయ్య తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఖానాపురం, సెప్టెంబర్ 4: వర్షాల కారణంగా పంటలను రక్షించుకునేందుకు రైతులు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో శ్రీనివాస్ సూచించారు. వరిలో బ్యాక్టీరియా, ఎండు తెగులు, శీలీంధ్ర కారణ రోగాలు ఆశించే అవకాశం ఉందన్నారు. వాటి నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు, ఫ్లాంటోమైసిన్ గ్రాము ఒక లీటర్ నీటికిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. దీంతో తెగుళ్లను నివారించొచ్చన్నారు.

రైలులో యువకుడి మృతి

ఖిలావరండల్, సెప్టెంబర్ 4: రైలులో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ రాజు కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని అంగుల్, బజ్రకోటే గ్రామానికి చెందిన బినాయక్ దాల్(33) అనారోగ్యం బారిన పడడంతో హైదరాబాద్ నుంచి ఈస్ట్‌కోట్ ఎక్స్‌ప్రెస్ రైలులో స్వగ్రామానికి వెళ్తున్నాడు. రైలు వరంగల్‌కు సమీపిస్తున్న క్రమంలో మృతి చెందాడు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు రాజు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

- నేడు మంత్రుల చేతుల మీదుగా సత్కారం
- వివరాలు వెల్లడించిన డీఈవో జ్ఞానేశ్వర్

గిర్మాజీపేట సెప్టెంబర్ 4: జిల్లా నుంచి 45 మంది ప్రభుత్వ, 15 మంది ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు అవార్డులకు ఎంపికైనట్లు డీఈవో ఎం.జ్ఞానేశ్వర్ బుధవారం తెలిపారు. జీహెచ్ఎస్ మసూం అలీ పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం డాక్టర్ బీవీఎన్‌స్వామి, జడ్పీహెచ్ఎస్ బుధరావుపేట గెజిటెడ్ హెచ్ఎం సయ్యద్ ఆరిఫ్ హుస్సేన్, కొండి మాధవి(జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి), బండ రవీందర్(జీహెచ్ఎస్-శంభునిపేట), వేల్పుల స్వర్ణలత(జడ్పీహెచ్ఎస్-కొత్తూరు), డింగరి నారాయణశాస్త్రి(ఎంపీయూపీఎస్-వెంకటాపూర్), ఆడెపు భిక్షపతి(జీహెచ్ఎస్-మసూం అలీ), షేక్ సబిహాభాను(జడ్పీహెచ్ఎస్-నందిగామ), డాక్టర్ మాదాత భాస్కర్(జడ్పీహెచ్ఎస్-పర్వతగిరి), ప్రతాపగిరి రమాదేవి(జడ్పీహెచ్ఎస్-కొత్తూరు), సయ్యద్ ఖాజాసనీర్(జడ్పీహెచ్ఎస్-ఆరెపల్లి), పూస కిశోర్(జడ్పీహెచ్ఎస్- ఎలుకుర్తి), పాత శ్యామ్‌ప్రసాద్(జడ్పీహెచ్ఎస్ మోడల్-నర్సంపేట), భూమా రాజేందర్, శ్రీరాముల రవిశంకర్(టీజీఎంఎస్-అమీనాబాద్), అమంచ రవికుమార్(ఎంపీయూపీఎస్-దేశాయిపల్లి), అహల్య జిల్కర్(జీపీఎస్-గ్రేన్‌మార్కెట్), కోట మధుకర్(జడ్పీహెచ్ఎస్-వంచనగిరి), నటేశన్ మాలతి(జడ్పీహెచ్ఎస్-కొమ్మాల), కనకం పూర్ణచందర్(జడ్పీహెచ్ఎస్-చంద్రుగొండ), శకుంతలాదేవి(జీహెచ్ఎస్-గిర్మాజీపేట), శీలం రాజేశ్వరి(ఎంపీపీఎస్-శాయంపేట), మనుపాటి వెంకటేశ్వర్లు(జీపీఎస్-ఉర్సు), దొంతి రఘు(జీపీఎస్-శంభునిపేట), వనం శ్రీవాణి(జీపీఎస్-లక్ష్మీపురం), గుండా వాసుదేవ్(యూపీఎస్-వరంగల్), అబ్దుల్ మజీద్(యూపీఎస్-ఎల్బీనగర్), గంగారపు మంజుల(ఎంపీపీఎస్-గట్టుకిందపల్లి), శోభ(కేజీబీవీ-గీసుగొండ), అనుముల తేజస్విని(కేజీబీవీ-చెన్నారావుపేట), డాక్టర్ భుజేందర్‌రెడ్డి(వరంగల్), వాసు(జడ్పీహెచ్ఎస్-గవిచర్ల), జీ సరిత(జడ్పీహెచ్ఎస్-ఖానాపురం), ప్రమోద్‌కుమార్(జడ్పీహెచ్ఎస్-పెరికేడు), సునీల్‌కుమార్(జడ్పీహెచ్ఎస్-రెడ్లవాడ), నారాయణ(జీహెచ్ఎస్-నరేంద్ర నగర్), బాబు(జడ్పీహెచ్ఎస్-బొల్లికుంట), వెంకటేశ్వర్లు(జడ్పీహెచ్ఎస్-గుంటూరుపల్లి), వనజ(సంగెం), బీ సారయ్య(రంగాపురం), విజయ(హనుమాన్‌దేవల్), బీ గణేశ్(దివిటిపల్లి), పీ మేనక(ఎస్‌వో-ఖానాపురం), బీ కవిత(ఎస్‌వో-రాయపర్తి), కే యమున(కేజీబీవీ-సంగెం) ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అలాగే, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు గూళ్లపల్లి గిరిధర్, రామగిరి స్వప్న, వెలిశోజు శేఖర్, కట్టోజు సోమయ్య, చాందిని బేగం, పీ నర్సయ్య, సిగ్గోజు రాజేశ్‌ఖన్నా, ఈగ సత్యనారాయణ, గోనెల భిక్షపతి, సంగు వెంకట్రాజం, శ్రీరామోజు స్వర్ణలత, బాలగోని దీప, బొమ్మతి ఉమాదేవి, శ్రీరాగి సువర్ణ, చిలువేరు స్వర్ణలత అవార్డులకు ఎంపికైనట్లు డీఈవో జ్ఞానేశ్వర్ తెలిపారు. వీరందరికీ గురువారం ఉర్సుగుట్టలోని ఆకుతోట ఫంక్షన్ హాల్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ చేతులమీదుగా సన్మానించనున్నట్లు వెల్లడించారు.

రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న గ్యాస్ సిలిండర్లు

గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా

తృటిలో తప్పిన ప్రమాదం

ఖానాపురం, సెప్టెంబర్ 4: గ్యాస్ సిలిండర్ల లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి పడిపోయిన ఘటన బుధవారం ఉదయం మండలకేంద్రంలో జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. వరంగల్ నుంచి బయ్యారం గ్రామానికి హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల లోడ్‌తో లారీ వెళ్తున్నది. ఈ క్రమంలో ఖానాపురంలోకి చేరుకోగానే డ్రైవర్ సముద్రాల వీరయ్య నిర్లక్ష్యంగా నడపడంతో జాతీయ రహదారి పక్కనే ఉన్న భిక్షపతి ఇంటి రేకుల షెడ్‌ను ఢీకొట్టింది. దీంతో లారీ బోల్తా పడి గ్యాస్ సిలిండర్లన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్సై ఘటనా స్థలానికి చేరుకుని లారీని బయటకు తీయించారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం గుర్తింపు

నెక్కొండ, సెప్టెంబర్ 3: గుండ్రపల్లి శివారులోని వట్టెవాగు చెక్ డ్యామ్ వద్ద వాగు దాటుతూ మంగళవారం మధ్యాహ్నం గల్లంతైన షేక్ అజ్మత్(38) మృతదేహాన్ని గుర్తించారు. సీఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట, నెక్కొండ ఎస్సైలు అరుణ్‌కుమార్, మహేందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్ అదే రోజు ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం 1.5 కిలో మీటర్ల దూరంలోని మడిపెల్లి ప్రాంతంలో అజ్మత్ శవాన్ని గుర్తించారు. ఎస్సై పంచనామా చేసి పోస్టుమార్టం కోసం నర్సంపేటకు తరలించారు. అజ్మత్‌కు భార్య చాందిని, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ధర్నా చేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

మోడల్ బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి

ఎంసీపీఐ(యూ) నగర కార్యదర్శి జగదీశ్వర్

వరంగల్‌చౌరస్తా, సెప్టెంబర్ 4: వరంగల్ మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఎంసీపీఐ(యూ) నగర కార్యదర్శి జగదీశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులపై చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం తాత్కాలిక బస్టాండ్ వద్ద పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత బస్టాండ్ భవనాన్ని కూల్చి నెలలు గడుస్తున్నదన్నారు. మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభించంపై మంత్రి కొండా సురేఖ దృష్టి నిలపడం లేదని విమర్శించారు. ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని కలిపే వరంగల్ రైల్వేస్టేషన్‌కు అనుసంధానంగా ఉన్న బస్టాండ్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇద్దరు నాయబ్ తహసీల్దార్లకు ఉద్యోగోన్నతులు

హనుమకొండ, సెప్టెంబర్ 4 : మల్టీజోన్ -1, మల్టీజోన్ -2 పరిధిలో కలిపి మొత్తం 76 మంది నాయబ్ తహసీల్దార్లకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో హనుమకొండ జిల్లా సివిల్ సప్లయ్ శాఖ డీటీ కే సత్యనారాయణ, పరకాల డిటీ కృష్ణ ఉన్నారు. తహసీల్దార్‌గా ఉద్యోగోన్నతి పొందిన కే సత్యనారాయణను హనుమకొండ జిల్లాకు, ఎం కృష్ణను వరంగల్ జిల్లాకు ప్రభుత్వం కేటాయించింది.

ఐదుగురు ఎస్సైల బదిలీ

సుబేదారి, సెప్టెంబర్ 4 : ఐదుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ బుధవారం వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. మడికొండలో పనిచేస్తున్న జీ దివ్య వంగర, నర్సంపేటలో పని చేస్తున్న జీ రాజేశ్‌రెడ్డి చెన్నారావుపేట, ఇక్కడ పనిచేస్తున్న జీ అరుణ్ నర్సంపేట, సీసీఎస్‌లో ఉన్న ఫయాజుద్దీన్ హనుమకొండ, పోస్టింగ్ వెయిటింగ్‌లో ఉన్న ఎండీ యాకూబ్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు.

ప్రజా సేవలోనే ఆనందం దాగి ఉంది

రాయపర్తి/వర్ధన్నపేట, సెప్టెంబర్ 4: ప్రజా సేవలోనే ఆనందం దాగి ఉందని మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత, సామాజిక సేవా కార్యకర్త పరుపటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గట్టికల్‌లో దళితుల ఇలవేల్పు సవరులచ్చమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 30 అందించారు. రాగన్నగూడెంలో పలు బాధిత కుటుంబాలను నిత్యావసర సరుకులు అందించారు. తిర్మలాయపల్లిలోని కేజీబీవీలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏరాటు చేసి ప్రారంభించారు. ఆయన వెంట సంస్థ ప్రతినిధులు లేతాకుల మధుకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కోల సంపత్, గోవర్ధన్‌రెడ్డి, సంది దేవందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, గబ్బెట బాబు, భీమారెడ్డి ఉన్నారు. వర్ధన్నపేటలో ఇటీవల మృతి చెందిన కొండేటి రాజేందర్ కుటుంబానికి శ్రీనివాస్‌రెడ్డి 50 కిలోల బియ్యం, 15 లీటర్ల వంట నూనె అందజేశారు.

కుమ్మరి కులస్తులకు ఆధునిక పరికరాలు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 4: ఖాదీ బోర్డు కుమ్మరి కులస్తులకు ద్వారా ఆధునిక పరికరాలు అందించారు. ఇల్లంద, వర్ధన్నపేట గ్రామాలకు చెందిన 20 మంది వృత్తిదారులకు పరికరాలను బుధవారం హైదరాబాద్‌లో ఖాదీ బోర్డు ప్రతినిధులు అందజేశారు. ఇల్లందకు చెందిన 18 మంది, వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఇద్దరు కలిపి 20 మందికి ఖాదీబోర్డు ద్వారా జూన్‌లో ఆధునిక పద్ధతిలో మట్టి పాత్రల తయారీపై శిక్షణ ఇచ్చారు. పట్టణాల తరహాలో గ్రామాల్లో కూడా ప్రజలకు నాణ్యమైన మట్టి పాత్రలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఖాదీబోర్డు ద్వారా వృత్తిదారులకు సహకారం అందిస్తున్నది. ఇందులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో మట్టి పాత్రలు తయారు చేసేందుకు ఎలక్ట్రిక్ మిషన్లను అందించారు.

వాళ్లు రోడ్డేశారు.. వీళ్లు తవ్వేశారు!

పనులు పూర్తికాక ముందే మరమ్మతుల పేరుతో తవ్వకాలు

కరీమాబాద్, సెప్టెంబర్ 4: అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని శాంతినగర్ ఆర్వోబీ నుంచి రంగశాయిపేట వరకు ప్రభుత్వం స్మార్ట్ రోడ్డు నిర్మిస్తున్నది. అయితే, సగం వరకు కూడా పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో ఉర్సు చెట్లవారిగడ్డ వద్ద పైపులైన్ మరమ్మతుల పేరుతో జీడబ్ల్యూఎంసీ సిబ్బంది రోడ్డును తవ్వారు. సగం వేసిన రహదారితో నెలల తరబడి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో ఉన్న రోడ్డును కాస్త తవ్వడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయ లోపంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉర్సు చెట్లవారిగడ్డ వద్ద స్మార్ట్ రోడ్డును తవ్విన బల్దియా సిబ్బంది

ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం

- నర్సంపేట మండల సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడి
- రూ. 50,879 రికవరీకి డీఆర్డీవో ఆదేశం

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 4: మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో నిధులు దుర్వినియోగమైనట్లు సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడైంది. సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యదర్శులు, ఇతరుల నుంచి రూ. 50,879 రికవరీకి అధికారులు ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. నర్సంపేట మండలంలోని 27 గ్రామాల్లో చేసిన ఉపాధి పనులు, నిధులపై మంగళవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఆర్డీవో కౌసల్యాదేవి హాజరై గ్రామాల వారీగా జరిగిన పనులపై సమీక్షించారు. ఇందులో రూ. 50,879 దుర్వినియోగమైనట్లు గుర్తించి రికవరీకి ఆదేశించారు. గ్రామ పంచాయతీల కార్యదర్శుల నుంచి రూ. 5,409, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రూ. 2,380, కంప్యూటర్ ఆపరేటర్ల నుంచి రూ. 87, టీఏల నుంచి రూ. 1,783, ఏఈ నుంచి రూ. 10,254, ఇతరుల నుంచి రూ. 30,966 కలిపి రూ. 50,879 రికవరీ చేయనున్నారు.

తాగునీటి పైపులైన్ ధ్వంసం

రెండు రోజులుగా సరఫరా నిలిపివేత

కాశీబుగ్గ, సెప్టెంబర్ 4: గ్రేటర్ వరంగల్‌లోని ఓసిటీ రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి మెగా గ్యాస్ కంపెనీ వారు పైప్‌లైన్ కోసం తవ్వకాలు చేపట్టారు. దీంతో పలు ఏరియాలకు తాగునీరు సరఫరా చేసే పైపులైన్ ధ్వంసమైంది. దీంతో పెద్ద ఎత్తున తాగునీరు వృథాగా పోతున్నది. రోడ్లు జలమయంగా మారాయి. కార్పొరేషన్ ఇంజినీర్ల నిర్లక్ష్యం కారణంగానే తాగునీటి పైపులైన్లు ధ్వంసమైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం ఇవ్వకుండానే పనులు చేస్తున్నారని ఏఈ కృష్ణమూర్తి తెలపడం కొసమెరుపు. పైపులైన్ లీకేజీతో కాశీబుగ్గ, గిర్మాజిపేట, మండి బజార్, లేబర్‌కాలనీ, క్రిస్టియన్‌కాలనీ, ఓసిటీ, వివేకానందకాలనీ, ఎల్బీనగర్‌కు రెండు రోజులు తాగునీటి సరఫరా ఉండదని ఏఈ కృష్ణమూర్తి తెలిపారు.

కాశీబుగ్గ: పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

వారం రోజులుగా తాగునీటికి తండ్లాట

కరీమాబాద్: తాగునీరు రాక వరంగల్‌లోని పలు కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉర్సు చెట్లవారిగడ్డ వద్ద చేపట్టిన పైపులైన్ మరమ్మతుల కారణంగా వారం రోజులుగా ఉర్సులోని పలు కాలనీల ప్రజలు తాగునీటికి గోస పడుతున్నారు. జీడబ్ల్యూఎంసీ సిబ్బంది వారం రోజులుగా మరమ్మతులు చేపడుతున్నా పైపులైన్ దొరక్కపోవడంతో పనులు మరింత ఆలస్యం అవుతున్నాయి. దీనికి తోడు పైపులైన్ కోసం నూతనంగా వేసిన రోడ్డును సైతం తవ్వి వదిలేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అపార నష్టం

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు

నర్సంపేటరూరల్/పర్వతగిరి, సెప్టెంబర్ 4: ఇటీవల కురిసిన భారీ వర్షానికి నర్సంపేట మండలంలోని పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వందలాది ఎకరాల్లో వరి, పత్తి, మక్కజొన్న పంటలు నీట మునిగాయి. నర్సింగాపురం, ఇటుకాలపల్లి, మాదన్నపేట, గురిజాల, ముగ్దుంపురం, లక్నేపల్లిలో మక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. రైతులను ఆదుకోవాలని ఎంసీపీఐ(యూ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి కోరారు. ఆయన మాదన్నపేటలో వరి పంట పరిశీలించారు. పర్వతగిరి మండలంలోని అన్నారం, పెద్దతండాలో మక్కజొన్న, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు మోహన్‌నాయక్, లాక్య, లక్ష్మణ్, రాము, రవి, రాణి కోరారు.

పర్వతగిరి: అన్నారం పెద్దతండాలో వర్షానికి దెబ్బతిన్న మక్కజొన్న పంటను చూపుతున్న రైతులు

అధికారులతో కలిసి మత్తడిని పరిశీలిస్తున్న ఆర్డీవో కృష్ణవేణి

పాకాల మత్తడి పరిశీలన

ఖానాపురం, సెప్టెంబర్ 4: పాకాల మత్తడి, తూములు, కట్ట, ఆయకట్టు పంట పొలాలు, అశోక్‌నగర్ కాజ్‌వేను బుధవారం నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి పరిశీలించారు. మత్తడి ఉధృతి తగ్గే వరకూ పర్యాటకులను కట్టపైకి అనుమతించొద్దని అధికారులకు సూచించారు. పాకాల తూముల లీకేజీని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. పాకాల ఆయకట్టులో పంట నష్టపోయిన రైతులుంటే వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అశోకనగర్ లో లెవల్ కాజ్‌వే ఉధృతి తగ్గే వరకూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ కిరణ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వరద నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు

వరద నీరు ఇళ్లలోకి రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తహసీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు. బుధరావుపేట శివారు ఇందిరమ్మ కాలనీలోని ఇళ్లలోకి వరదనీరు వస్తున్నదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ కాలనీని పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు తక్షణమే నీటి మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి

నెక్కొండ, సెప్టెంబర్ 4: భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలలకు వచ్చేటప్పుడు, తిరిగి ఇంటికి వెళ్లేటప్పుడు ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఎంపీడీవో దయాకర్ సూచించారు. అప్పలరావుపేట ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు పలు పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

బొమ్మలగుడి ఎదుట గుట్టగా ఉన్న చెత్తాచెదారం

అపరిశుభ్రంగా ఆలయ పరిసరాలు

కరీమాబాద్, సెప్టెంబర్ 4: కరీమాబాద్‌లోని బొమ్మలగుడి ప్రధాన ద్వారం ఎదుట పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. వాడిన వస్తువులు గుడి ఎదుట పడేయడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. వారం రోజులుగా చెత్తాచెదారం ఆలయం ఎదుట దర్శనమిస్తున్నా జీడబ్ల్యూఎంసీ, ఆలయ సిబ్బంది తొలగించడం లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తునారు. అధికారులు స్పందించి పరిసరాలను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు

వరంగల్, సెప్టెంబర్ 4: భారీ వర్షాల నేపథ్యంలో తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఆమె ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. తాగునీటి శుద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, వీధిదీపాలు, వాహనాలకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పైపులైన్ల లీకేజీలతో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా లీకేజీలను గుర్తించి అరికట్టాలని ఆదేశించారు. వాహనాల మరమ్మతుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, ఈఈ మహేందర్, డీఈ శివానంద్, ఏఈ సంతోష్, ఫణికుమార్ పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న మేయర్ గుండు సుధారాణి

కేక్ కట్ చేస్తున్న దీప్తి తల్లిదండ్రులు

దీప్తి విజయంపై కల్లెడలో సంబురాలు

పర్వతగిరి, సెప్టెంబర్ 4: ఓరుగల్లుకు ప్రప్రథమ ఒలింపిక్స్ పతకం తీసుకొచ్చిన కల్లెడకు చెందిన జీవంజి దీప్తికి అభినందనలు తెలుపుతూ బుధవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కల్లెడలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. దీప్తి తల్లిదండ్రులు ధనలక్ష్మి, యాదగిరితో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా దీప్తికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఫోన్‌లో అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దీప్తి తల్లిదండ్రులను సన్మానించారు.

విద్యార్థులకు పోటీలు నిర్వహించాలి

గిర్మాజీపేట, సెప్టెంబర్ 4: ఈ నెల 9న కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు 'కాళోజీ గారి జీవితం-సాహిత్యం' అంశంపై మండల, జిల్లాస్థాయిలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ సూచించారు. గురువారం మండలస్థాయి పోటీలు నిర్వహించి, అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం శంభునిపేట ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి